

Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com


శుక్రవారం 19 సెప్టెంబర్ 2025 | చిత్తూరు | సంపుటి: 01 - సంచిక : 105 | పేజీలు : 08 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

# సామాన్యులకు 'జీఎస్‌టీ' ఫలాలు

- నెలరోజుల పాటు విస్తృత ప్రచారం
- రాష్ట్ర ఖజానాకు రూ.8 వేల కోట్ల నష్టం
- మోడీ, చంద్రబాబులను అభినందిస్తూ అసెంబ్లీలో తీర్మానాలు

**అమరావతి-సూర్యవాస్తవం:** దేశంలో రెండో దశ జిఎస్‌టి సంస్కరణల ఫలాలు సామాన్యులకు అందాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. జిఎస్‌టి సంస్కరణలపై గురువారం శాసనసభలో జరిగిన చర్చ ముగింపులో ఆయన మాట్లాడుతూ దీనిపై నెలరోజుల పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. కేంద్రం తీసుకువచ్చిన జిఎస్‌టి సంస్కరణలను స్వాగతిస్తూ తీర్మానం ప్రవేశ పెట్టారు. ఈ తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సంస్కరణల వల్ల రాష్ట్రానికి రూ.8 వేల కోట్ల ఆదాయం తగ్గుతున్నా రాష్ట్ర ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా సమర్థించినందుకు చంద్రబాబు నాయుడ్ని అభినందిస్తూ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మరో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని కూడా సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. అంతకుముందు చంద్రబాబు మాట్లాడుతూ జిఎస్‌టి సంస్కరణల ప్రయోజనాలను క్షేత్రస్థాయి వరకూ విస్తత ప్రచారం చేసేలా మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆయన చెప్పారు. ఆదాయం తగ్గుతున్నా ప్రజల ప్రయోజనాల కోసం ఈ నిర్ణయాన్ని దేశంలో మొట్టమొదట గానే స్వాగతించినట్లు చెప్పారు. ఈ సంస్కరణ ఓ ముందడుగని దీని ద్వారా ప్రజలకు ప్రయోజనాలు కల్పించటంతో పాటు వ్యాపారులకూ ఉపశమనం కలిగిస్తుందన్నారు.. చరిత్రలో జరిగే మంచి అంశాల్ని కొన్ని రాజకీయ పార్టీలు అర్థం చేసుకోలేవు, సహకరించవని ఆయన వ్యాఖ్యానించారు. ' ప్రతిపక్ష హౌదా అడుగుతున్న పార్టీది అదే పరిస్థితి. ఈ సంస్కరణల్ని స్వాగతించలేని పరిస్థితుల్లో ఆ పార్టీ ఉంది' అని వైసిపినుద్దేశించి ఆయన అన్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా ప్రజాస్వామ్యంలో బాధ్యతగా వ్యవహరించాలి. ప్రజల పక్షాన పనిచేయాలన్నారు. మోడీ తెచ్చిన సంస్కరణలపై అసెంబ్లీలో చర్చ జరుగుతుండగా వైసిపి వారు లేకపోవడం వారి బాధ్యతా రాహిత్యానికి నిదర్శనం అన్నారు. సంస్కరణలకు తాను ఎప్పుడూ ముందుంటానని అభివృద్ధి జరిగితే సంపద వస్తుందన్నారు. సంపద సృష్టిస్తే ప్రభుత్వానికి ఆదాయం వస్తుందన్నారు. ప్రభుత్వానికి ఆదాయం వస్తేనే సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందన్నారు. సంపద సృష్టించని వారికి సంక్షేమ పథకాలు ఇచ్చే అధికారం లేదన్నారు. అప్పులు చేసి సంక్షేమం ఇవ్వడం సరికాదన్నారు. జిఎస్‌టి అమలులో గతంలో నాలుగు అంచెల పన్నుల వ్యవస్థ ఉండేదని,



తాజా సంస్కరణలలో దీనిని రెండెంచెల వ్యవస్థగా మార్చారని ఆయన తెలిపారు.. ఈ సందర్భంగా సిఎం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా జిఎస్‌టి సంస్కరణలను విపులంగా వివరించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ జిఎస్‌టి సంస్కరణల వల్ల పన్నుల విధానం సులభతరం అవుతుందన్నారు. రాష్ట్రానికి ఆదాయం తగ్గుతున్నా చంద్రబాబు నాయుడు, తాను సంపూర్ణంగా మద్దతు ఇచ్చామన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ వేల రకాల వస్తువుల ధరల తగ్గుదల వల్ల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఉదారంగా స్పందించినందుకు సిఎంను అబినందిస్తూ తీర్మానం చేస్తున్నట్టు తెలిపారు. ఈ అంశంపై ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్‌కుమార్, మాధవి రెడ్డి, కూన రవికుమార్, బూర్ల రామాంజనేయులు తదితరులు మాట్లాడారు.

### సాయంత్రం వరకు అసెంబ్లీ.. మంత్రులు, ఎమ్మెల్యేలందరు సభలో ఉండాలి : సిఎం

శాసన సభ సమావేశాలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయని సిఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. జిఎస్‌టిపై జరిగిన చర్చలో ఆయన ఈ విషయాన్ని ప్రస్తావించారు.అసెంబ్లీ జరుగు తున్న సమయంలో మంత్రులు, ఎంఎల్‌ఏలు, అధికారులు అందరూ సభలోనే ఉండాలని ఆయన చెప్పారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రెండు గంటల వరకు భోజన విరామం ఉంటుందని ఉదయం 3 గంటలు, భోజనం తరువాత మూడు గంటలు సభ ఉంటుందన్నారు.కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలు ఎక్కువ సమయం అసెంబ్లీలో గడపాల న్నారు. అంతకుముందు బిఎసి సమావేశంలో కూడా ఆయన ఇదే మాదిరి వ్యాఖ్యలు చేశారు.



## సాఫ్ట్‌వేర్‌తో ఓటర్ల పేర్లు తొలగింపు

- ప్రజాస్వామ్యంపై పడిన అణుబాంబు
- ఓట్ల చోరీపై వంద శాతం ఆధారాలున్నాయి
- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోన్న ఎన్నికల సంఘం
- విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ
- ఆన్‌లైన్ వేదికగా ఓట్ల తొలగింపు అసాధ్యం : ఇసి

న్యూఢిల్లీ బ్యూరో -సూర్యవాస్తవం

ఓటు చోరీ అంశంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వెనక్కి తగ్గటం లేదు. ఓటర్ల పేర్ల తొలగింపు ప్రజాస్వామ్యంపై పడిన అణుబాంబు అని ఆయన అన్నారు. ఎన్నికల సంఘం(ఇసి) ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందంటూ ఘాటైన వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు. అంతేకాదు.. ఓటర్ల జాబితా నుంచి అక్రమంగా తొలగించబడిన వ్యక్తులను ఆయన మీడియా ముందుకు తీసుకొచ్చారు. గురువారం నాడిక్కడ ఇందిరాభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లా డారు. ఇది కేవలం ఓట్ల జాబితా సమస్య కాదనీ, లక్షలాది మంది ఓటర్ల హక్కులపై జరుగుతున్న కుట్రగా అభివర్ణించారు. ఎన్నికల ప్రక్రియలో తేడాలు, అక్రమాలు సరిచేయాల్సిన సమయం వచ్చిందనీ, ఈ చీకటి రాజకీయం గురించి ప్రజలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. వివిధ రాష్ట్రాల్లో ఓట్ల తొలగింపు కర్నాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, హర్యానా, బీహార్‌ల్లో ఓట్ల తొలగించారని ఆయన అన్నారు. ఒక్క కర్నాటక లోని ఆలంద్ నియోజకవర్గంలో 6,018 ఓట్లను నకిలీ లాగిన్, ఫోన్ నెంబర్లను ఉపయోగించి తొలగించారని తెలిపారు. 14 నిమిషాల్లో 12 మంది ఓటర్లను తొలగించారని ఆరోపించిన సూర్యకంత్ అనే వ్యక్తిని రాహుల్ గాంధీ ఉదహరించారు. "తొల గించిన" ఓటర్లలో ఒకరైన బాబిటా చౌదరిని ఆయన వేదికపైకి తీసుకువచ్చారు. నాగరాజ్ అనే వ్యక్తి ఉదయం 4:07 వద్ద కేవలం 38 సెకన్లలో రెండు డిలెట్ అప్లికేషన్లు నింపాడని ఆరోపించారు. ఇది "మానవీయంగా అసాధ్యం"

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## తొలగించిన ఓట్ల వివరాలు బయట పెట్టాలి

### పిసిసి చీఫ్ షర్మిల

**అమరావతి బ్యూరో -సూర్యవాస్తవం:** భారత ఎన్నికల సంఘం తొలగించిన ఓటర్ల వివరాలను వారం రోజులలోపు బయట పెట్టాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వై.ఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఇందుకు ఉపయోగించిన ఫోన్ నంబర్లు, తదితర వివరాలను వెల్లడించాలని గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కోరారు. ఓట్ల చోరీపై రాహుల్ గాంధీ తీగలాగుతుంటే డొంక కదులుతోందని పేర్కొన్నారు. ఓట్ల దొంగ బాగోతాలు ఒక్కొక్కటిగా బట్టబయలవుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని దెబ్బకొట్టేందుకు పథకం ప్రకారమే దేశంలో ఓట్ చోర్ జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి రాహుల్ గాంధీ వాస్తవాలను ఆధారాలతో సహా దేశ ప్రజల ముందుంచారని వెల్లడించారు. ఎన్నికల సంఘాన్ని (ఇసిఐ) గుప్పిట్లో పెట్టుకుని అధికారం కోసం మోడీ చేసింది చీకటి రాజకీయమేనని విమర్శించారు. స్వయం ప్రతిపత్తి గల సంస్థ ఇసిఐ దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందన్నారు. లక్షలాది మంది ఓటు హక్కును కాలరాసిందని పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు కీలక స్థానంగా ఉన్న అలంద్ నియోజకవర్గంలో 6 వేల ఓట్లును నకిలీ లాగిన్ నుంచి తొలగిచడం సహించరాదని చర్యగా అభివర్ణించారు.



## సాఫ్ట్‌వేర్‌తో ఓటర్ల పేర్లు
# తొలగింపు

(మొదటిపేజీ తరువాయి)

అని రాహుల్ గాంధీ అన్నారు. రాహుల్ గాంధీ మహారాష్ట్రకు చెందిన రాజురా అసెంబ్లీలో నకిలీ ఓటర్ల చేర్పులను వివరించారు. విచిత్రమైన ఎంట్రీలతో ఈ ఓటర్ల చేర్పులు జరిగాయని అన్నారు. అందులో ఒకటి ఓటరు పేరు:"వైయూహెచ్ యూక్యూజేజేడబ్ల్యూ", చిరునామా : "షష్టి, షష్టి" అని రాహుల్ గాంధీ ఉదహరించారు. ఈ ప్రక్రియలో దుండగులు సాఫ్ట్‌వేర్‌ను హైజాక్ చేశారని తెలిపారు. నకిలీ అప్లికేషన్‌లు, తప్పుడు ఫోన్ నంబర్లు ఉపయోగించి ఓట్ల తొలగింపునకు అప్పీల్ చేశారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే అవకాశమున్న బూత్‌లను లక్ష్యంగా చేసుకుని ఈ ఓట్ల తొలగింపు జరిగిందని రాహుల్ గాంధీ అన్నారు. ఈ చర్యలు తమ పార్టీని బలహీనపరచడానికి జరిగాయని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాదు ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ అలాంటి ప్రజాస్వామ్య విధ్వంసకులను రక్షిస్తున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు.

**ఓట్ల మోసంపై వంద శాతం ఆధారాలు**

ఓట్ల మోసంపై వంద శాతం ఆధారాలున్నాయని ఆయన అన్నారు. కర్నాటకలో ఓట్ల మోసం జరిగిందని ఆరోపిస్తూ కొన్ని ఆధారాలను రాహుల్ గాంధీ చూపించారు. కాంగ్రెస్ ఆధిక్యంలో ఉన్న బూత్‌లలో ఈ మోసం జరిగిందని, గోదాబారు పేరుతో ఫేక్ లాగిన్ ఉపయోగించి 12 ఓట్లను తొలగించే ప్రయత్నం జరిగిందని ఆయన తెలిపారు. ఓట్ల తొలగింపు కోసం ఆటోమేటెడ్ ప్రోగ్రామ్ ఉపయోగించారని, ప్రతి బూత్‌లో మొదటి ఓటరును దరఖాస్తుదారుగా చూపేలా చేశారని వెల్లడించారు. ఎక్కువ ఓట్లు తొలగించిన టాప్ 10 బూత్‌లన్నీ కాంగ్రెస్ పార్టీ బలమైన ప్రాంతాల్లో ఉన్న చోటనే జరిగాయని రాహుల్ తెలిపారు.

**ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు**

మహారాష్ట్ర, కర్నాటక, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో పెద్దఎత్తున ఓటర్లను జాబితా నుంచి తొలగించారని రాహుల్ గాంధీ విమర్శించారు. ఈ తొలగింపులు వ్యక్తుల ద్వారా కాకుండా, ఓ సాఫ్ట్‌వేర్ ఉపయోగించి జరిగిందన్నారు. ప్రతి బూత్‌లో మొదటి పేరును ఆ ఆటోమేటెడ్ ప్రోగ్రాం తీసుకుని తొలగించేలా రూపొందించారని తెలిపారు. అంతేకాకుండా ఈ ప్రక్రియలో రాష్ట్రానికి చెందినవారు కాకుండా ఇతర ప్రాంతాల ఫోన్లు ఉపయోగించి ఓటీపీలతో అప్లికేషన్లు దాఖలు చేసినట్టు ఆయన ఆరోపించారు. వీటి గురించి కర్నాటకలో సీఐడీ ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఈసీకి తెలిపినా పట్టించుకోలేదన్నారు. ఓట్ల తొలగింపునకు సంబంధించి 18 సార్లు ఈసీని కోరినప్పటికి శ్రద్ధ వహించలేదని చెప్పారు.

**ఓటిపీల సమాచారం విడుదల చేయాలి**

ఈ మొత్తం వ్యవహారం చిన్న స్థాయిలో కాకుండా, పెద్ద ఎత్తున జరిగిందని రాహుల్ గాంధీ అన్నారు. ఈ తొలగింపులపై ఎన్నికల సంఘం స్పందించకపోతే, అది ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే వారిని కాపాడుతున్నట్టు అవుతుందని ఆయన హెచ్చరించారు. ఈసీ ఒక వారంలోపు తీసివేసిన ఓటర్ల వివరాలు, వాటికి ఉపయోగించిన ఫోన్లు, ఓటీపీల సమాచారం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే ఇది మరోసారి ఓట్ల చోరీకి నిదర్శనమవుతుందని రాహుల్ గాంధీ అన్నారు.

**ఆన్‌లైన్ వేదికగా ఓట్లను తొలగించడం సాధ్యం కాదు : ఈసీ**

సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి ఓట్లను తొలగిస్తున్నారంటూ రాహుల్ గాంధీ చేసిన విమర్శలను కేంద్ర ఎన్నికల సంఘం ఒక ప్రకటనలో ఖండించింది. అదంతా నిరాధార, అసత్య ప్రచారమని పేర్కొంది. ఆన్‌లైన్ వేదికగా ఓట్లను తొలగించడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. "సంబంధిత వ్యక్తికి సమాచారం ఇవ్వకుండా ఏ ఒక్కరి ఓటు తొలగించడం లేదు. ఆన్‌లైన్‌లో మరెవరూ తొలగించలేరు. 2023లో అలంద్ అసెంబ్లీ నియోజవర్గంలో ఓటర్ల తొలగింపునకు విఫల ప్రయత్నాలు జరిగాయి. ఆ వ్యవహారంపై దర్యాప్తు కోసం ఎన్నికల సంఘమే ఫిర్యాదు చేసింది. రికార్డుల ప్రకారం.. అలంద్ అసెంబ్లీకి 2018లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి విజయం సాధించారు. 2023లో కాంగ్రెస్ నేత బీఆర్ పాటిల్ గెలుపొందారు" అని ఈసీ పేర్కొంది.


**'రాహుల్‌లో నిరాశ పెరుగుతోంది'**

బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ కూడా రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై స్పందించారు. రాహుల్ గాంధీలో నిరాశ నిరంతరం పెరుగుతోందన్నారు. రాజకీయ ఆరోపణలను తన ఆభరణంగా రాహుల్ మార్చుకున్నారని వ్యాఖ్యానించారు. సీఈసీపై చేసిన ఆరోపణలను నిరూపించాలని ప్రశ్నించినప్పుడల్లా.. ఆయన వెనుదిరిగి పారిపోతున్నారని తెలిపారు. ఆరోపణల నేపథ్యంలో అఫిడవిట్ ఇవ్వాలని ఈసీ అడిగితే.. రాహుల్ వెనక్కి తగ్గుతారన్నారు.

## పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలి

**నాయుడుపేట సూర్య వాస్తవం సెప్టెంబర్ 18**

నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యాన్ని మెరుగుపరిచి ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా అన్నారు. గురువారం మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో పురపాలక సిబ్బంది పట్టణంలో స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయుడుపేట ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మున్సిపల్ సిబ్బంది పిచ్చి మొక్కలను చెత్తను తొలగించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించి సీఎస్ తేజ సెంటర్ వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. అలాగే మార్కెట్ వద్ద రుణమాల కాలవలో పూడితీత పనులు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో పారిసిద్దని మెరుగుపరిచేందుకు ప్రజల సహకరించాలని కోరారు. ఇళ్ల నుండి వచ్చే చెత్తను ప్రతి ఉదయం వారి ఇంటికి వద్దకు వచ్చే పారిశుద్ధ్య కార్మికులకు అందజేయాలని సూచించారు. ప్లాస్టిక్ కవర్లు ఇతర వ్యర్థాలను మురుగు నీటి కాలువల్లో వేయకూడదు అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోగలిగితే ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఉరుకుందమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.



# కుర్రాళ్లకు సదవకాశం

**- నేడు ఒమన్‌తో టీమిండియా చివరి లీగ్ మ్యాచ్**

**- రాత్రి 8.00గం:లకు**

**హైదరాబాద్, సూర్యవాస్తవం:** సియాకప్ లీగ్ పోటీలు శుక్రవారంతో ముగియనున్నాయి. భారత్-ఒమన్ జట్ల మధ్య జరిగే గ్రూప్-ఎ చివరి లీగ్ మ్యాచ్‌తో ఈ ఏడాది ఆసియాకప్ లీగ్ పోటీలు ముగుస్తాయి. ఈ గ్రూప్ నుంచి భారత్, పాకిస్తాన్ జట్లు ఇప్పటికే సూపర్-4కు చేరగా.. గ్రూప్-బి నుంచి శ్రీలంక దాదాపు సూపర్-4 బెర్త్‌ను కొట్టింది. ఆసియాకప్ టోర్నీలో భారతజట్టు జైత్రయాత్ర కొనసాగుతోంది. తొలి లీగ్‌లో యుఎఇపై 9వికెట్ల తేడాతో, పాకిస్తాన్‌పై 7వికెట్ల తేడాతో ఘన విజయం సాధించిన భారతజట్టు చివరి లీగ్ మ్యాచ్‌ను విజయంతో ముగించాలని చూస్తోంది. బౌలింగ్, ఫీల్డింగ్, బ్యాటింగ్ విభాగాల్లో సమిష్టిగా రాణిస్తున్న భారతజట్టును నిలువరించడంతో ఒమన్‌కు కష్టమే. ఈ లీగ్‌లో ఆ జట్టు ఆడిన రెండు మ్యాచుల్లోనూ చిత్తుగా ఓడి టోర్నీనుంచి ఇప్పటికే నిష్క్రమించింది.

**నబీ చివరి ఓవర్లో ఐదు సిక్సర్లు..**

సీనియర్ బ్యాటర్, మాజీ కెప్టెన్ మహ్మద్ నబీ ఇన్నింగ్స్ చివరి ఓవర్లు ఏకంగా ఐదు సిక్సర్లు బాది ఆఫ్ఘనిస్తాన్ జట్టు భారీస్కోర్‌కు దోహదపడ్డాడు. శ్రీలంక స్పిన్నర్ వెల్లగే వేసిన ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లో ఐదు సిక్సర్లకు తోడు ఒక నోబ్, ఒక రన్ వచ్చింది. ఆ ఓవర్లో ఆఫ్ఘన్ జట్టు 32 పరుగులు రాబట్టింది.

దీంతో ఆఫ్ఘన్ జట్టు 19ఓవర్లు ముగిసేసరికి 7వికెట్ల నష్టానికి 137పరుగులతో ఉన్న ఆఫ్ఘన్ జట్టు 20ఓవర్లు ముగిసేసరికి 8వికెట్ల నష్టానికి 169పరుగుల చేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఆఫ్ఘన్‌కు శుభారంభం దక్కలేదు. గుర్బజ్(14), సిద్ధిఖుల్లా(18), కరీమ్(1), రసూల్ (9), అజ్మతుల్లా(6) నిరాశపరిచారు. దీంతో ఆ జట్టు 79పరుగులకే 6వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో రషీద్ ఖాన్(24), నబీ కలిసి జట్టును ఆదుకున్నారు. నబీ 22 బంతుల్లో 3ఫోర్లు, 6సిక్సర్ల సాయంతో 60 పరుగులు చేసి చివర్లో రనౌట యాడు. శ్రీలంక బౌలర్లు తుషారాకు నాలుగు, ఛమీరా, వెల్లలాగే, శనకకు ఒక్కో వికెట్ దక్కాయి. ఛేదనలో భాగంగా లంక జట్టు 10ఓవర్లు ముగిసే సరికి 2వికెట్ల నష్టానికి 82పరుగులు చేసింది.

## అన్న ప్రసాద కేంద్రంలో
# టీటీడీ ఈవో తనిఖీలు

- భక్తుల అభిప్రాయ సేకరణతో మరింత నాణ్యంగా సేవలు
- టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్





**తిరుమల, సూర్యవాస్తవం:** టీటీడీ అన్నప్రసాదం నాణ్యత, రుచుల పట్ల ప్రపంచవ్యాప్తంగా భక్తుల నుంచి వస్తున్న అపూర్వ స్పందన కారణంగా, 2024-25 ఆర్థిక సంవత్సరంలో ట్రస్టు కార్పస్ నిధులు చాలా బాగా పెరిగాయని టీటీడీ ఈవో శ్రీ అనిల్‌కుమార్ సింగాల్ అన్నారు. గురువారం సాయంత్రం ఆయన మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులతో మాట్లాడి దర్శన సమయాలు, టోకెన్ విధానం, క్యూ లైన్ సౌకర్యాలు, అన్నప్రసాదం రుచి, తిరుమలలో వివిధ పాయింట్ల వద్ద అన్న ప్రసాదాల పంపిణీ తదితర అంశాలపై సమాచారం సేకరించారు. వంటశాల, స్టోర్ రూమ్, జీడిపప్పు బాక్స్‌లను పరిశీలించి అధికారులకు కొన్ని సూచనలు చేశారు. అన్న ప్రసాద కేంద్ర సిబ్బంది, శ్రీవారి సేవకులతో కూడా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అన్నదానం కార్యక్రమం 1985లో ప్రారంభమై, 1994లో అన్నప్రసాదం ట్రస్టుగా ఏర్పడిందని చెప్పారు. 2020 వరకు ఈ కార్యక్రమం నడవడానికి టీటీడీ గ్రాంట్ ఇస్తూ వచ్చిందని, ఆ తర్వాత స్వయం సమృద్ధిని సాధించిందని తెలిపారు. ప్రతి ఏటా విరాళాలు పెరుగుతున్నాయని, కార్పస్ నిధులు, వాటి వడ్డీలు గణనీయంగా పెరిగాయని చెప్పారు. 2023-4లో కార్పస్
రూ.1854 కోట్లు, 2024-25లో రూ.2127 కోట్లు, 2025 ఆగస్టు వరకు రూ.2263 కోట్లకు చేరిందని వివరించారు. వడ్డీలు రూపంలో 2024లో రూ.221 కోట్లు, 2025లో రూ.270 కోట్లకు పెరిగిందని, ప్రస్తుతం వార్షిక వ్యయం రూ.150 కోట్లు ఉందని తెలిపారు. రూ.కోటి విరాళదారులు కూడా పెరిగారని, 2023-24లో 14 మంది ఉంటే, 2024-25లో 25 మంది, ఈ సంవత్సరం ఐదు నెలల్లోనే 14 మంది రూ.కోటి పైగా విరాళం అందజేశారని చెప్పారు. గత నాలుగు దశాబ్దాలుగా టీటీడీ భక్తులకు అందిస్తున్న విశ్వసనీయ సేవలతో భక్తులు విశేషంగా విరాళాలు అందజేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం తాము వార్షిక బ్రహ్మోత్సవాలపై దృష్టి సారించామని, భక్తుల అభిప్రాయాలు, ఈ-మెయిల్, డయల్ యువర్ ఈవో, వాట్సాప్, సర్వే, ద్వారా వచ్చే సూచనలు వ్యవస్థలో అవసరమైన చోట సవరణలు చేయడానికి కీలకంగా ఉపయోగపడుతున్నాయని చెప్పారు. ఈ క్రమంలో టీటీడీ బోర్డు, సిబ్బందంతా సహకరిస్తున్నారని ఈవో తెలిపారు. ఈ తనిఖీల్లో అన్నప్రసాదం డిప్యూటీ ఈవో రాజేంద్ర, స్పెషల్ క్యాటరింగ్ అధికారి శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## స్థల సేకరణకు
# రెవెన్యూ కసరత్తు

**ఎస్ఆర్ పురంలో కలెక్టర్ పరిశీలన**



**చిత్తూరు, సూర్య వాస్తవం సెప్టెంబర్ 18** చిత్తూరు జిల్లాలో పరిశ్రమలకు అవసరమైన స్థలాన్నిఎస్ ఆర్ పురం మండలంలో చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార) పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. త్వరలో జిల్లాలో పరిశ్రమల సెక్టార్లలో పారిశ్రామిక పార్కులు రాబోతున్నా యని తెలిపారు. అందులో భాగంగా జీడి నెల్లూరు నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఏపీఐఐసీ ద్వారా స్థల పరిశీలనకు సూచనలు జారీ చేసిందన్నారు. ఎస్ ఆర్ పురం మండలం పాతపాలెం, 56- కన్నికాపురం, జీఎంఆర్ పురం రెవెన్యూ గ్రామాలలో 1,000 ఎకరాల ప్రభుత్వ, డీ కే టీ, ప్రైవేట్ భూ సేకరణకు స్థలాన్నిపరిశీలించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా రైతులతో చర్చించామని, మరిన్నిసార్లు పరిశీలిస్తామన్నారు. ఈ పర్యటనలో ఏపీఐఐసీజెడ్ ఎం. సుబ్బారావు, ఎస్ ఆర్ పురం తహశీల్దార్ లోకనాథ పిళ్ళై పాల్గొన్నారు.

## డ్రోన్ కెమెరాతో జూదరులను పట్టుకున్న పోలీసులు



మదనపల్లె సూర్య వాస్తవం: నిమ్మనపల్లె మండలంలో డ్రోన్ కెమెరా ఉపయోగించి ఆరుమంది జూద గాళ్ళను పోలీసులు పట్టుకున్నారు. పేకాట రాయుళ్ల అరెస్టుకు సంభందించి మదనపల్లి డిఎస్పి మహేంద్ర గురువారం మదనపల్లెలో మీడియాకు తెలిపిన వివరాలు.. నిమ్మనపల్లె మండలంలోని బండ్లపై సమీపంలో ఉన్న బోయకొండ గంగమ్మ ఆలయానికి వెళ్లే దారిలో, పెద్ద ఎత్తున జూదరులు పేకాట ఆడుతున్నట్లు మందస్తు సమాచారం అందిందని డిఎస్పీ తెలిపారు. డిఎస్పీ ఆదేశాలతో వెంటనే ఎస్ఐ తిప్పేస్వామి తన సిబ్బంది తో పాటు మదనపల్లె స్పెషల్ పార్టీ పోలీసులు డ్రోన్ కెమెరాతో పేకాట స్థావరంపై దాడులు జరిపారు. ఈ దాడుల్లో ఆరు మంది జూదరులను పట్టుకుని, వారిపై ఏపీ గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశారని డిఎస్పీ తెలిపారు.

## రైతులు ఈ క్రాఫ్ట్ బుకింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలి



లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 18 సూర్య వాస్తవం : పంట సాగు చేసిన ప్రతి రైతు ఈ క్రాఫ్ట్ బుకింగ్ తప్పకుండా నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివ నారాయణ అన్నారు. గురువారం లక్కిరెడ్డిపల్లి మండలంలోని గుడ్లవారిపల్లె అనంతపురం గ్రామాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ వివరాలను సకాలంలో నమోదు చేయించుకోవాలని పంట వివరాలు సమగ్రంగా ఉండాలన్నారు. భవిష్యత్తులో పంటలు అంచనాలు సబ్సిడీలు ప్రభుత్వ పథకాలు పథకాలు రైతులకు చేరతాయన్నారు. అంతేకాకుండా ఏపీ సీఎం ఎఫ్ పద్ధతిలో పంట సాగు చేస్తున్న రైతులను ఆయన ప్రోత్సహించారు. సహజ వ్యవసాయాన్ని అనుసరించడం ద్వారా పంటల ఉత్పాదికత పెరగడంతో పాటు ఖర్చులు తగ్గుతాయి అన్నారు. ప్యాడి లైన్ షోయింగ్ పద్ధతులు పాటించాలన్నారు. వరిలో మధ్య గాలి వెలుతురు సమానంగా ఉండేటట్లు చూడాలన్నారు ఇలా ఉంటే దిగుబడులు బాగా వస్తాయి అని తెలిపారు. అలాగే సహజ వ్యవసాయంలో సేంద్రియ ఎరువులు జీవామృతం తయారు చేసుకొని పంటలకు పిచికారి చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాజకుమారి ఏఈఓ అనూష సేంద్ర వ్యవసాయ అధికారులు సరస్వతి రైతులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి రాజగోపాల్ రెడ్డికి ఘన నివాళులు



లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 18 సూర్య వాస్తవం : మాజీ మంత్రి రెడ్డప్ప గారి రాజగోపాల్ రెడ్డి 11 వ వర్ధంతి సందర్భంగా గురువారం లక్కిరెడ్డిపల్లి మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి హేమలతమ్మ టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసరెడ్డి ఆయన తనయుడు కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా తండ్రి రాజగోపాల్ రెడ్డి లక్కిరెడ్డిపల్లె నియోజకవర్గంలో నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు మంత్రిగా పనిచేసి ప్రజలు మన్ననలు పొందారన్నారు. 1983లో నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సమయంలో ముఖ్యపాత్ర పోషించి వెలుగల్లు ప్రాజెక్టు రూపకర్తగా నిలిచాడు అన్నారు. అంతేకాకుండా ఎన్టీ రామారావు హయాంలో వృద్ధులకు 30 రూపాయలు పెన్షన్ పథకాన్ని రాజగోపాల్ రెడ్డి రామారావు దృష్టికి తీసుకెళ్లి వృద్ధులకు పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టారని వారన్నారు. రాష్ట్రంలో రెండు పర్యాయాలు మంత్రి పదవి చేసి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సాధించారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాగుల గుట్టపల్లి హరినాథ్ రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ లు కాలాడి ప్రభాకర్ రెడ్డి మద్దిరేవుల రమేష్ రెడ్డి రామాపురం గాలివీడు చక్రాయపేట లక్కిరెడ్డిపల్లె మండలాలు చెందిన ఆర్ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## తండ్రిని చంపిన తనయుడు



పామిడి –సూర్య వాస్తవం, సెప్టెంబర్18: పామిడి పట్టణంలో బెస్త వీధికి చెందిన బెస్త సుధాకర్ 45 కు అతనికీ కుమారుడు ప్రకాష్ బుధవారం సుమారు అర్ధరాత్రి సమయంలో తన ఇంటిలో ఉన్న రోకలి కట్టెతో సుధాకర్ తలపై గట్టిగా కొట్టడంతో తీవ్ర రక్త గాయం కావడంతో అక్కడికక్కడే మరణించాడు. సమాచారం మేరకు బెస్త సుధాకర్ ఐచర్ లారీ డ్రైవర్ అని, భార్య మీనాక్షిని మద్యం సేవించి ప్రతిరోజు భార్యతో గొడవ పడుతూ ఆమెను నానా దుర్భాషలాడుతూ, కొడుతూ ఉండేవాడని, దిన చర్యలో భాగంగా బుధవారం రాత్రి మద్యం ఫుల్ గా సేవించి ఇంటికి తూలుతూ వచ్చి భార్య మీనాక్షితో గొడవపడి రగడ పెట్టుకున్నాడంతో తన కుమారుడు ప్రకాష్ తీవ్ర ఆవేశానికి గురై అక్కడే ఉన్న రోకలి కర్రతో బలంగా తలపై కొట్టడంతో చనిపోయినాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని తల్లికొడుకును అరెస్టు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పార్టీ పదవులతో కుప్పం టీడీపీలో జోష్

### కుప్పం నియోజకవర్గంలో టిడిపి అధ్యక్షుల మార్పు


### నాలుగు మండలాలకు, మున్సిపాలిటీకి నూతన అధ్యక్షులు నియామకం

కుప్పం, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 18: కుప్పం నియోజకవర్గానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువరక్తాన్ని జోడించారు. తన నియోజక వర్గంలో యువతకు ప్రాధాన్యతనిస్తూ నాలుగు మండలాలకు యువ నేతలను అధ్యక్షులుగా ఎంపిక చేశారు. నూతనంగా నియమించబడిన మండల పార్టీ అధ్యక్షులకు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, పి.ఎం.కె ఉడా చైర్మన్ డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు, ఇతర నామినేటెడ్ పదవిలో ఉన్న నేతలు శుభాకాంక్షలు తెలియజేశారు.

**కొత్తగా నియమించబడిన మండల పార్టీ అధ్యక్షులు వీరే**

కుప్పం మున్సిపాలిటీకి – కాణిపాకం వెంకటేష్, కుప్పం మండలానికి– రాజగోపాల్ శాంతిపురం మండలానికి – నందిగం ఉదయ్ కుమార్, రామకుప్పం మండలానికి వెంకటరమణ, గుడిపల్లి మండలానికి – సుబ్రహ్మణ్యంలు ఎంపికయ్యారు. ఎంపికైన మండల పార్టీ అధ్యక్షులు పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు అహర్నిశలు కృషి చేస్తారని ఆశా





భావం వ్యక్తం చేస్తున్నట్లు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. గ్రామ గ్రామానికీ పార్టీ సిద్ధాంతాలను చేర్చుతూ, ప్రజలకు దగ్గరగా ఉంటూ, పార్టీ తాలూకు ప్రతి నిర్ణయాన్ని విజయవంతం చేయడానికి కృషి చేయాలని ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షుడు పిఎస్ మునిరత్నం తన విశ్వాసం వ్యక్తం చేశారు. కుప్పం నేల అభివృద్ధి శిఖరాగ్రానికి చేరుకోవడానికి, కొత్తగా నియమితులైన నాయకులు తమ ప్రతిభ, నిబద్ధత, కృషితో పార్టీకి మరింత బలం చేకూరుస్తారని ఆకాంక్షిస్తున్నట్లు పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులకు పార్టీ కార్యకర్తలు నేతలు శుభాభినందనలను తెలియజేశారు.

## భూ సేకరణ ప్రక్రియలోని.. పెండింగ్ అంశాలను వేగవంతంగా పరిష్కరించండి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 18: నంద్యాల జిల్లాలో వివిధ పరిశ్రమలు, విద్యాసంస్థలు, సంక్షేమ వసతి గృహాల ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రెవిన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, డిఆర్ఓ, ఆర్డీఓలు, సంబంధిత మండల తహసీల్దార్లు, తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి, సామాజిక మౌలిక సదుపాయాల విస్తరణలో భూసేకరణ ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్షేత్రస్థాయిలో రైతులు, అసైన్‌దారులతో సమన్వయం చేసుకొని స్పష్టమైన నివేదికలు పంపాలని జాయింట్ కలెక్టర్, సంబంధిత రెవిన్యూ అధికారులను ఆమె ఆదేశించారు. ఇప్పటి వరకు జిల్లాలో కుసుం ప్రాజెక్టు కోసం మిద్దూరులో 162 ఎకరాలు, కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్రాజెక్టుల కోసం రుద్రవరం, చాగలమరి, ఆళ్లగడ్డ ప్రాంతాల్లో కలిపి 315 ఎకరాలు కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ కోసం డోన్, బేతంచర్లలో 2,860 ఎకరాలు, ఎంఎస్ఎంఈ ప్రాజెక్టు కోసం సుగాలిమెట్టలో 49 ఎకరాలను కేటాయించినట్లు తెలిపారు. జిల్లాలో భూసేకరణకు సంబంధించి పెండింగ్‌లో





ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించి, పెట్టుబడులు, పరిశ్రమలు సజావుగా సాగేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను సూచించారు. పరిశ్రమలతో పాటు విద్యా, సంక్షేమ రంగాలు ముందుకు సాగాలంటే సమయపాలనతో, సమన్వయంతో అధికారులు పనిచేయాలని ఆమె పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, నంద్యాల, డోన్, ఆత్మకూరు ఆర్డీఓలు విశ్వనాథ్, నరసింహులు, నాగజ్యోతి, సంబంధిత మండల తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వం మెడికల్ కాలేజీల

## ప్రైవేటీకరణకు నిరసనగా చలో పెనుకొండ

గుత్తి సూర్య వాస్తవం సెప్టెంబర్ 18: గుత్తి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వైవిఆర్ సూచన మేరకు గుత్తి టౌన్, మండల యు వజన విభాగం మరియు విద్యార్థి విభాగం అధ్యక్షులకు, నాయకులు ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రై వేటీకరణకు నిరసన గా సెప్టెంబర్ 19వ తేదీ శుక్రవారం రోజున యు వజన విభాగం మరియు విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే ఛలో పెనుకొండ మెడికల్ కాలేజ్ పేరుతో మన ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పెనుకొండలో మెడి కల్ కాలేజ్ దగ్గర సత్యసాయి జి ల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జి ల్లా అధ్యక్షురాలు, మరియు పెను కొండ నియోజకవర్గ సమన్వయ కర్త ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో శాంతియుతంగా పెద్ద ఎత్తున వెళ్లి వాస్తవ



పరిస్థితులు మీడియాద్వా రా ప్రజలకు వివరించే కార్యక్రమానికి గుత్తి టౌన్ కన్వీనర్ కె.మధు సూదన్ రెడ్డి, టౌన్ యువజన వి భాగం అధ్యక్షుడు తపేల మురళి, మున్సిపల్ కౌన్సిలర్ వరదరాజు లు, టౌన్ వైస్ ప్రెసిడెంట్ రంగస్వా మి, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గుత్తిలో ఆర్టీసీ బస్టాండ్ డిపో తనిఖీ

గుత్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 18: గుత్తి ఆర్టీసీ బస్టాండ్‌ను డిపోను గురువారం ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు ఆకస్మికంగా పరి శీలించారు. ఈ సందర్భంగా గుత్తి, గుంతకల్లు, ఉరవకొండ ఆర్టీసీ డి పోల పర్యవేక్షణలో భాగంగా ఆ యన గుత్తి విచ్చేశారు. మహిళా శక్తి పథకం, ఆర్టీసీ సిబ్బంది ఎదు ర్కొంటున్న సమస్యలపై అవగా హన కల్పిస్తూ, ఆర్టీసీ అభివృద్ధి దిశగా కృషి చేయాలని సూచన లు చేశారు. ఎండీకి ఆర్టీసీ అధికా రులు, సిబ్బందితో మాట్లాడుతూ గుత్తి బస్టాండ్ పైకప్పు పెచ్చు ఊ డిపడి గాయాల పాలవుతున్న సమస్యలు, బస్టాండ్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడం వంటి వి షయాలను ఎండి అవగాహన పొందారు. వెంటనే కొత్త బస్టాండ్ నిర్మించాలని, అదనంగా బస్ స ర్వీసులను పెంచాలని స్థానిక ప్ర జా ప్రతినిధులు, నాయకులు విన తిపత్రం సమర్పించారు రాష్ట్రంలో తాజాగా ప్రారంభించిన స్త్రీశక్తి ప థకంపై మహిళల నుంచి మంచి స్పందన వస్తోందని వెల్లడించారు. గుత్తి బస్టాండ్ అభివృద్ధికి హామీ ఇచ్చిన ఆర్టీసీ ఎండి



ద్వారకా తి రుమలరావరాయలసీమ జోనల్ చైర్మన్ పూల నాగరాజు మాట్లాడుతూ గుత్తికి ఎండి రావడం సంతోషకరం. బస్టాండ్ అభివృద్ధి హా మీ స్థానికులకు ఊరట నిస్తుంది" అని అన్నారు. ప్రభుత్వం ఆర్టీసీని అభివృద్ధి పథంలో నడిపించేందు కు కృషి చేస్తోందని పేర్కొన్నారు. టీడీపీ పట్టణ అధ్యక్షులు ఎం.కే. చౌదరి, ఆస్పత్రి కమిటీ సభ్యులు చికెన్ శీన, మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్, రాయల సీమ జోనల్ చైర్మన్ పూల నాగ రాజు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు వేసి, శాలువా కప్పి సత్కరించారు మరియు కూటమి నాయకులు, ఆర్టీసీ అధికారులు, సి.పి.ఐ.పార్టీ నాయకుడు రామ దాసు, సిబ్బంది, గుత్తి ప్రజలు పాల్గొన్నారు.

### ఆదోని జిల్లాతో పత్తికొండ

## అభివృద్ధికి మార్గం



పత్తికొండ, సూర్య వాస్తవం: ఆదోని జిల్లా సాధనలో భాగంగా నేడు పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీఓ గారికి వారి కార్యాలయంలో ఆదోని జిల్లా ఆవశ్యకత తెలియజేస్తూ వారికి జిల్లా కలెక్టర్ మరియు కొత్త జిల్లాల ఏర్పాటు కమిటీ వారికి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ రెవెన్యూ వారికి వినతి పత్రం అందజేయమని కోరడం జరిగింది. వారు మాట్లాడుతూ ఆదోని జిల్లా ఏర్పాటు అత్యవసరం అని కర్నూలు జిల్లా కేంద్రం పత్తికొండ నుండి 100–150 కి.మీ దూరంలో ఉండగా, ఆదోని కేవలం 30–40 కి.మీ దూరంలో ఉంది. కొత్త జిల్లా ఏర్పడితే రెవెన్యూ, ఆరోగ్యం, విద్య, సంక్షేమ శాఖల సేవలు ప్రజలకు దగ్గరగా అందుతాయి. ఆదోని ఇప్పటికే వాణిజ్య, పరిశ్రమల కేంద్రంగా ఉన్నందున, జిల్లా స్థాయి పరిపాలన ఏర్పడితే ఉపాధి అవకాశాలు పెరుగుతాయి, వలసలు తగ్గుతాయి, అధికారులు అందుబాటులో ఉంటారు అని అన్నారు. ముఖ్యంగా పత్తికొండ మండలాల వెనుకబడిన గ్రామాలకు సమన్యాయ అభివృద్ధి మరియు సాధికారత లభిస్తుంది. కాబట్టి ప్రభుత్వము ఈ ప్రజావాంఛను పరిగణనలోకి తీసుకుని ఆదోని జిల్లాను వెంటనే ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.

Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



## అబ్బేదొడ్డిలో బత్తలరాముడు, రాజు
# కుటుంబానికి ఆర్థిక సాయం



గుత్తి సూర్య వాస్తవం, సెప్టెంబర్ 18 : ఆబ్బెదొడ్డి గ్రామములో 12 రోజు ల క్రితం మా వడ్డెర కులస్తులు అ యిన బత్తల రాముడు,బత్తల రా జు ఇద్దరు తండ్రి కొడుకులు 4 రో జుల వ్యవధి లొమరణించినారు, వీరి కుటుంబాన్ని, పరామర్శించి వీరికి మండల సూర్య వంశ వడి యా రాజుల అధ్యక్షుడు అయిన టువంటి చిరంజీవి 10000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సూర్య వంశ వడియా రాజుల సంఘం, నాయకులు, చి రంజీవి, సంఘం అధ్యక్షులు, హనుమంతు, గౌరవ అధ్యక్షులు, చంద్ర సెక్రటరీ,రాజు ట్రెజరర్,పట్టణ టీడీపి ప్రధాన కార్యదర్శి, బత్తల మారుతి ప్రసాద్, వన్నూరుప్ప, పోదొడ్డి రంగనాయకులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌కు నివాళులర్పించిన యువనేత గుమ్మనూరు ఈశ్వర్



పామిడి -సూర్య వాస్తవం,సెప్టెంబర్18: పామిడి మండలం పాళ్యం గ్రామం నందు టీడీపీ మాజీ సర్పంచ్ హరిజన ఓబులేసు అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది, ఈ విషయం తెలుసుకున్న గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి,గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పాళ్యం గ్రామానికి వెళ్లి ఓబులేసు మృతదేహానికి నివాళులు అర్పించడం జరిగింది, అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ ఓబులేసు కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ మీ కుటుంబానికి టీడీపీ పార్టీ మరియు మేము అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో పామిడి మండల మరియు పట్టణ కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్డన్ సెర్చ్ తనిఖీలు నిర్వహించిన పోలీసులు



పుట్టపర్తి, సూర్య వాస్తవం సెప్టెంబర్ 18 : జిల్లా ఎస్పీఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు హిందూపురం డి.ఎస్.పి పర్యవేక్షణలో వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు సిబ్బంది కలిసి వన్ టౌన్ పరిధిలో గురువారం ఉదయం కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు, అను మానస్పద వ్యక్తుల ఇళ్ళల్లో తనిఖీలు నిర్వహించారు. ఎక్కడైనా ఎవరైనా గొడవలు, దౌర్జన్యాలకు పాల్పడితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కొత్త వ్యక్తులు ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాల్సిన భాద్యత ప్రజల పై ఉందన్నారు. పోలీసులకు సమాచారం అందిస్తే విచారణ చేస్తామన్నారు,ఎవరైనా గంజాయి, అక్రమ మద్యం, వంటివి విక్రయాలు చేసినా, గొడవలు పడినా పోలీసులకు దృష్టి కి తీసుకురావాలన్నారు. అందరూ కలిసిమెలిసి జీవించాలన్నారు.

## విజయవంతంగా
## నూతన బార్ల లాటరీ ప్రక్రియ నిర్వహణ
### జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్




పుట్టపర్తి, సూర్య వాస్తవం సెప్టెంబర్ 18: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో నూతన బార్ల మద్యం పాలసీ 2025-2028 లాటరీ ప్రక్రియ వి ధ ా న ం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అన్నారు, గురువారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో... కలెక్టర్ సమక్షంలో నూతన బార్ల పాలసీ 2025-2028 లాటరీ ప్రక్రియ నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మొత్తం రీ నోటిపై చేయబడిన 05 మద్యం బార్లలో మూడు బార్లకు మాత్రమే అభ్యర్థులు దరఖాస్తు చేసుకొనడం జరిగిందన్నారు,దరఖాస్తుదారుల సమక్షంలో లాటరీ ద్వారా 03 బార్లను దరఖాస్తుదారులకి కేటాయింపు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియ కట్టుదిట్టమైన ఏర్పాట్లు తో పకడ్బందీగా,పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ గోవింద నాయక్, అసిస్టెంట్ ఎక్సైజ్ ఆఫీసర్ బి. నరసింహులు, ఎక్సైజ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ వారి సిబ్బంది, డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాయచోటి నియోజకవర్గం
# సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్







అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 18 : రాయచోటి నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి వివిధ శాఖల వారు ఆయా శాఖలకు సంబంధించిన ప్రాధాన్యత అంశాలపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు. గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ హాల్లో ఎమ్మార్వోలు ఎంపీడీవోలు వివిధ శాఖల మండల స్థాయి సిబ్బంది తదితరులతో రెవెన్యూ, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, వ్యవసాయం, ఉద్యానవనం, గ్రామీణ నీటి సరఫరా, నీటిపారుదల, విద్యుత్, పర్యాటకం, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ రాయచోటి నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశాన్ని ప్రారంభించిన రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్... అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం, దీపం, తల్లికి వందనం, వంటి పథకాలపై వివిధ అంశాలను జిల్లా కలెక్టర్కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అన్నదాత సుఖీభవ పథకంలో ఈ కేవైసీ పెండింగ్ అంశాలను త్వరగా పరిష్కరించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. స్త్రీ శక్తి పథకంలో బస్సులలో ఆకుపన్సి రేషియో తదితర అంశాలపై ఆర్టీసీ శాఖ అధికారిని వివరాలను అడిగి తెలుసుకున్నారు. హౌసింగ్ శాఖపై సమీక్షిస్తూ ఇంకా కొన్ని నీళ్లు పూర్తిగా కాకపోవడానికి కారణాలను డిఇ మరియు ఏఈలను అడిగి తెలుసుకున్నారు. పౌరసరఫరాలపై సమీక్షిస్తూ స్మార్ట్ కార్డుల పంపిణీ వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఉద్యానవన శాఖ గురించి సమీక్షిస్తూ టమాట ఎక్కువగా పండించడానికి కారణాలు మరియు ఇతర సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ నీటి సరఫరా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ లపై సమీక్షిస్తూ ప్రస్తుతం చేపడుతున్న వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు పల్లె పండుగ పనులపై వివిధ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య ఆరోగ్యశాఖ మరియు ఐసిడిఎస్ శాఖలవారు సమన్వయంతో పని చేయాలన్నారు. రహదారులు మరియు భవనాలు శాఖలో పెండింగ్ పనులపై వివిధ వివరాలను అడిగి తెలుసుకున్నారు. సాగునీరు మరియు తాగునీటి పై సమీక్ష నియోజకవర్గంలోని చిన్న మధ్య తరహా ప్రాజెక్టులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ శాఖపై సమీక్షిస్తూ ప్రధానమంత్రి కుసుం మరియు ప్రధానమంత్రి సూర్య ఘర్ కొత్తకాలపై వివిధ అంశాలను అడిగి తెలుసుకున్నారు. చెత్త సేకరణ పై దృష్టి సారించాలని అని మండలాల ఎంపీడీవోలను ఆదేశించారు. అనంతరం రి సర్వే, పర్యాటకం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్, రాయచోటి నియోజకవర్గం మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోల్ను వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు

## సత్యమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు - జనసంద్రంగా మారిన పుట్టపర్తి క్యాంపు కార్యాలయం





పుట్టపర్తి, సూర్య వాస్తవం సెప్టెంబర్ 18: పుట్టపర్తి నియోజవర్గంలో టీడీపీ శ్రేణుల ఆధ్వర్యంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి జన్మదిన శు భాకాంక్షలు తెలపడానికి అనంతపురం ,సత్యసాయి ఉమ్మడి జిల్లాల నుంచే కాకుండా పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా పల్లె అభిమానులు ,టీడీపీ కుటుంబ సభ్యులు,బీజేపీ, జనసేన కార్యకర్తలు వందలాది మంది వాహనాల్లో పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి భారీగా తరలివచ్చి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. కొత్త చెరువులో మాజీ మంత్రికి పూట పార్టీ నాయకులు కార్యకర్తలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అక్కడి నుంచి బుక్కపట్నం లో టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి గజమాలలతో ఘన స్వాగతం పలికారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదినం సందర్భంగా స్థానికంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు, అక్కడి నుంచి జానకంపల్లి, కర్ణాటక నాగేపల్లి, పుట్టపర్తికి చేరుకున్నారు. సత్యమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడే భారీ ఎత్తున గజమాలలతో క్రేన్ ద్వారా మాజీ మంత్రి కి ఘన స్వాగతం పలికారు. కూటమి పార్టీల నాయకులు,ప్రముఖులు ,కార్యకర్తలు పూలమాలతో మాజీ మంత్రిని ప్రత్యేకంగా సత్కరించారు,పుట్టపర్తిలోని వృద్ధాశ్రమం లో వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు స్వీట్లు పంపిణీ చేశారు. అక్కడి నుంచి పుట్టపర్తి టీడీపీ కార్యాలయానికి విచ్చేశారు. పుట్టపర్తి నియోజకవర్గం నుంచి వందలాది మంది కార్యకర్తలు , అభిమానులు పుట్టపర్తికి విచ్చేసి మాజీ మంత్రికి భారీగా పుష్ప గుచ్చాలు అందించి ప్రత్యేకంగా కేక్ కట్ చేసి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలుతెలియజేశారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఉమ్మడి జిల్లాల నుంచి కూటమి పార్టీల కార్యకర్తలు ,వివిధ ప్రముఖులు,పల్లె అభిమానులు భారీగా తరలిరావడంతో పుట్టపర్తి పల్లె క్యాంపు కార్యాలయం అత్యంత జనసంద్రంగా మారింది. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదినం సందర్భంగా అక్కడికి విచ్చేసిన వారందరికిఅన్నదానం ,తేనీటి విందు ఏర్పాటు చేశారు. మాజీ మంత్రి కి పుట్టపర్తి నియోజవర్గంలోని ఆమడ గూరు,ఓడి చెరువు, నల్ల మాడ,బుక్క పట్నం, కొత్త చెరువు, పుట్టపర్తి మండలాల టీడీపీ కన్వీనర్లు,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు,భారీగా తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు టీడీపీ కన్వీనర్లు బోయ రామాంజనేయులు , విజయ్ కుమార్,మల్లి రెడ్డి, జయచంద్ర, మైలే శివశంకర్, గోపాల్ రెడ్డి, సామకోటి ఆదినారాయణ, పుట్టపర్తి యువ నాయకులు రామారావు, లక్ష్మీపతి, గంగాధర్ నాయుడు, ఓబులేసు, శ్రీరామ్ రెడ్డి ,పుల్లప్ప, కొత్తచెరువు చెందిన టిడిపి పట్టణ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు మండల కన్వీనర్ రామకృష్ణ, మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి తుమ్మల మహబూబ్ బాషా, సర్పంచులు సాగునీటి సంఘం అధ్యక్షులు, సింగల్ విండో డైరెక్టర్లు ,మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కలెక్టర్‌ను కలిసిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



పుట్టపర్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 18: సత్య సాయి పుట్టపర్తి జిల్లా కలెక్టర్ గా నూతన బాధ్యతలు తీసుకున్న శ్యాంప్రసాద్ ను పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మర్యాదపూర్వ కంగా కలిశారు. పుట్టపర్తి కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఉన్న కలెక్టర్ శ్యాం ప్రసాద్ ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాల తో సన్మానించారు. అనంతరం సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, సత్యసాయి పుట్టపర్తి జిల్లా అభివృద్ధికి మీవంతు సహాయ సహకారాలు ఎంతో అవసరం అన్నారు. జిల్లా అభివృద్ధికి ప్రభుత్వపరంగా మరియు కూటమి పార్టీల నుంచి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నూతన కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ హామీ ఇచ్చారు.మాజీ మంత్రి తోపాటు పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ నాయకులు బోయ రామాంజినేయులు, రామారావు లక్ష్మీపతి గంగాధర్ నాయుడు, ప్రేమ్ నాథ్ రెడ్డి, సామకోటి ఆదినారాయణ ,కూటమి పార్టీల కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కోళ్లఫారంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ




గుత్తి, సూర్యవాస్తవం, సెప్టెంబర్ 18: గుత్తి గుంతకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు గుత్తి మండల ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ మరియు పట్టణ అధ్యక్షుడు ఎంకే చౌదరి మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రతాప్ సూచనల మేరకు తొమ్మిదో వార్డులో స్మార్ట్ రేషన్ కార్డులను ఇంటింటికి తిరిగి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వార్డు ఇంచార్జ్ పిల్లిల్లి సుధాకర్ మరియు విఆర్ ఓ సురేంద్ర బాబు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మహిళలు పా ల్గొన్నారు.

### వ్యవసాయంలో కరువును తట్టుకునే

# పంటలను పరిచయం చేయాలి

**వివిధ ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని పెంచేందుకు కృషి చేయాలి**

**గ్రాస్ వాల్యూ అడిషన్ (జీవియే) పెంచేలా కృషి చేయాలి - జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్**



పుట్టపర్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 18 : జిల్లాలో ప్రైమరీ సెక్టార్ రంగంలో వ్యవసాయ అనుబంధ శాఖల స్థూల ఆదాయం 15శాతం ఆపైన వచ్చేలా ప్రణాళికలు రచించాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ హాలులో.. ప్రైమరీ సెక్టార్ లో భాగంగా వ్యవసాయం ఉద్యానవనం, పట్టు పరిశ్రమ, సూక్ష్మ నీటిపారుదల,పశుసంవర్ధకం ఫిషరీస్, మార్కెటింగ్, సహకార రంగం, ఎల్డిఎం తదితర శాఖల జిల్లా అధికారులు, డివిజన్ స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రధానంగా ఆయా శాఖల ద్వారా జిల్లాలో స్థూల ఆదాయాన్ని 15శాతం ఆ పైన వచ్చేలా ప్రణాళికలు రచించి అమలు చేయాలన్నారు. ఉద్యానవన శాఖ ద్వారా వివిధ పంటల విస్తీర్ణాన్ని పెంచేందుకు కృషి చేయాలన్నారు. సూక్ష్మ నీటిపారుదల ద్వారా లక్ష్యాలనుఅధిగమించాలన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖలలో ఉత్పత్తుల నాణ్యతను పెంచే ప్రణాళికలతో స్థూల ఆదాయం పెంచాలని సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా "చియా" వంటి ప్రత్యామ్నాయ పంటలను ప్రయత్నించి కరువును తట్టుకునే పంటలు పరిచయం చేయాలన్నారు. జిల్లాలో విస్తృతంగా నీటి కుంటలు నిర్మించాలని సూచించారు. జిల్లాలో ప్రధాన పంట అయిన టమాటా ధరలు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ధరల స్థిరీకరణ మార్గాలు, అందుకు సంబంధించిన ప్రణాళికలతో కార్యాచరణ అమలు చేయాలన్నారు. మార్కెటింగ్ శాఖ అధికారులు టమోటా పంట ధరలు పెరగడం తగ్గడం ప్రక్రియలో తేడాలు గమనిస్తూ రైతులకు ఎప్పటికప్పుడు తగు సూచనలు ఇవ్వాలని చెప్పారు. పశు సంవర్ధక శాఖ ద్వారా అమలు చేస్తున్న వార్షిక ప్రణాళికలపై సమీక్షించారు. ఈ సందర్భంగా గ్రాస్ వాల్యూ అడిషన్ పెంచే మార్గాలపైన దృష్టి సారించేలా తగు సూచనలు జారీ చేశారు. ప్రకృతి వ్యవసాయం, సెరికల్చర్, కేసిసి కార్డులు ఇవ్వడం వంటి ప్రణాళిక బద్ధమైన చర్యలు ఏది చేసినా స్థూల ఆదాయం పెరిగేలా దృష్టిలో ఉంచుకొని తగు కార్యాచరణ అమలు చేయాలన్నారు,ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి రాము నాయక్, సిరికల్చర్ జెడి శోభారాణి, ఏపీఎంఐపి పీడీ సుదర్శన్, ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ గీత, మత్స్య శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఎల్డీఎం రమణకుమార్, కో-ఆపరేటివ్ అధికారి కృష్ణ నాయక్, నాచురల్ ఫార్మింగ్ అధికారి లక్ష్మానాయక్, ఆయా శాఖల డివిజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

## ఆర్డీటీ అనంత పేదలకు వరప్రసాదిని

**పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా**

**పేదల అభ్యున్నతికి ఆర్డిటి సేవలు**

**అసెంబ్లీలో కోరిన**

**పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**



పుట్టపర్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 18: ఉమ్మడి అనంతపురం జిల్లాలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి) ఒక గొప్ప వరప్రసాదం .పేదల పాలిట కల్పవృక్షం ఈ సంస్థ. ఈ ఆర్ డి టి సంస్థ పార్టీలకు , మతాలకు ,కులాలకు అతీతంగా పేదల సంక్షేమాభివృద్ధికి కోసం పనిచేస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో పేద మహిళా అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తోంది. ఈ సంస్థ ద్వారా విద్యారంగంలో పేద విద్యార్థుల ఉన్నత విద్యకు, క్రీడారంగంలో గ్రామీణ ప్రాంతాల్లోనీ నిరుపేద కుటుంబాల్లోని యువ క్రీడాకారులకు ,వైద్య రంగంలో నిరుపేదలకు మరీ ముఖ్యంగా మహిళాభివృద్ధి కోసం ఎన్నో సేవలు అందిస్తోంది. ఈ సంస్థ ద్వారాఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ రాష్ట్రాల్లోని 3891 గ్రామాల్లో సుమారు 4. 50 లక్షల కుటుంబాలకు వివిధ సేవలు అందిస్తోంది. ప్రభుత్వంతో పాటు ఈ సంస్థ మినీ ప్రభుత్వం లాగా ప్రజలకు చేసిన సేవలు లక్షలాదిమంది ప్రజల అభిమానాన్ని ఈ సంస్థ చూరగొందనీ చెప్పవచ్చు. ఎస్సీ ,ఎస్టీ కాలనీలో పేదలకు ఇళ్ల నిర్మాణం ,పేద విద్యార్థుల కోసం పాఠశాలలభవనాల నిర్మాణం పేద విద్యార్థులకు విద్యాభివృద్ధి గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భ జలాల పెంపుకు చెరువులు ,కుంటలు ,చెక్ డ్యాంల నిర్మాణం,రైతులకు పండతోటల పెంపకం , తుంపర సేద్యంతో పాటు బాగా వెనుకబడిన గ్రామాలకు రహదారుల నిర్మాణాన్ని చేపట్టింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో మూడు ప్రధాన హాస్పిటల్స్ ను నిర్మాణం చేపట్టి పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తోంది. ఈ ఆర్ డి టి సంస్థ ద్వారా నిర్మాణం చేపట్టిన హాస్పిటల్ లో సుమారు 8.50 లక్షల అవుట్ పేషెంట్స్ కు సుమారు 60 వేల మంది ఇన్ పేషెంట్స్ కు నిత్యం వైద్య సేవలు ఉచితంగా వైద్యం అతి తక్కువ ధరకే మెడిసిన్స్ అందిస్తోంది. సుమారు 15 వేల మందికి సర్జరీ వైద్యం ,మరో 15వేల మంది మహిళలకు డెలివరీలు చేపట్టింది. ఈ సంస్థలో సుమారు 3వేల మందికి పైగా ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నారు. ఆర్డిటి సంస్థ ద్వారా క్రీడారంగంలో యువ క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి క్రీడా శిక్షణతో రాష్ట్ర ,దేశ, అంతర్జాతీయ స్థాయిలో ఈ ప్రాంతానికి చెందిన ఎంతో మంది గ్రామీణ ప్రాంతపు యువ క్రీడాకారులకు శిక్షణ ఇవ్వడం వలన వీరు వివిధ రంగాలలో అత్యంత ప్రతిభను చాటి మన రాష్ట్ర ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తున్నారు. ఇటువంటి గొప్ప ఆర్డిటి సంస్థకు కొన్ని సాంకేతిక కారణాలవల్ల ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయకుండా కేంద్రప్రభుత్వం ఆంక్షలు విధించింది. అయితే పేదల కోసం నిస్వార్ధంగా పనిచేస్తున్న ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ మంజూరయ్యేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ప్రత్యేక చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎఫ్ సి ఆర్ ఏ మంజూరయ్యేలా న్యాయం చేయాలని ప్రత్యేకంగా విన్నవించుకుంటున్నాను. కేంద్ర ప్రభుత్వం నుంచి ఈ అనుమతి వస్తే ఆర్డిటి సంస్థ ద్వారా ఉమ్మడి అనంతపురం జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్ లోని వివిధ జిల్లాల్లో ఉన్న ప్రజలకు మరిన్ని సేవలు అందించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఈ అసెంబ్లీ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని ,రాష్ట్ర ప్రభుత్వాన్ని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు.

---

## ప్రధాన రహదారిపై మురుగునీటి తొలగింపు







అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 18: అన్నమయ్య జిల్లాలోని రాయచోటి రాజంపేట ప్రధాన రహదారిలో ఒదివీడు కుమ్మరపల్లిలో వర్షం కారణంగా వర్షం నీరు రోడ్డు మీద నిలబడి కుంటను తలపిస్తుండగా వాహనదారులతోపాటు గ్రామంలోని ప్రజలకు ఇబ్బందిక రంగా ఉండడంతో గుర్తించిన పిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సునీత సంబంధిత ఉమ్మడి కడప జిల్లా కుమార్ బాబు తెలపడంతో ఆయన స్పందించి అధికా రులు మద్దతుతో రోడ్డు మీద ఉన్న నీరుని ఒక కాలువనీ తీపించి దాని గుండ రోడ్డు మీద ఉన్నా నీటినీ కాలువ గుండా పంపడం జరిగింది. ఇలాంటి మంచి పనికోసం సహక రించిన ఆఫీసర్కు బీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లూరు సునీత ధన్యవాదాలు తెలుపుతున్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లూరు సునీతకు గ్రామ ప్రజలతో పాటు పలువురు అభినందనలు తెలిపారు. నాయకులు అనిపించుకునేవారు గ్రామాలలో ఇలాంటి పునీత్పాటి సమస్యలను ఎప్పుడైతే పరిష్కరిస్తారో అప్పుడే నాయకులకు ఆ గ్రామంలో గుర్తింపు ఉంటుందని ఆమె అన్నారు.

---

## కలెక్టర్‌ను కలిసిన బిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



అన్నమయ్య బ్యూరో సూర్య వాస్తవం సెప్టెంబర్ 18 అన్నమయ్య జిల్లాకి కొత్తగా వచ్చిన కలెక్టర్ నిశాంత్ కుమార్ ను గురువారం మర్యాదపుర్వకంగా కలిసి దృశ్యాలతో సత్కరించిన బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లూరు సునీత తోటి మహిళలతో కలెక్టర్ ని కలిసి జిల్లాలోని బీసీ ల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

---

## పేకాట స్థావరాలపై పోలీసులు దాడులు

**రూ, 21, 610,నగదు స్వాధీనం, 14, మంది అరెస్టు**



పుట్టపర్తి, సూర్య వాస్తవం సెప్టెంబర్ 18 : శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ ఆదేశాలతోజిల్లాలోని పలు ప్రాంతాలలో గురువారం పోలీసులు పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న జూదరులను అరెస్టు చేయడంతో పాటు వారి నుండి నగదును స్వాధీనం చేసుకున్నారు, మడకశిర ప్రాంతంలోనే హరే సముద్రం గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఐదు మంది జూదరులు 3,200 నగదు, బత్తలపల్లి మండలంలోని చిత్రావతి పరివాహక ప్రాంతంలోని ఉప్పరపల్లి సమీపంలో 6 మంది జూదరులు 8,260 నగదు, చిలమత్తూరు మండలంలోని వీరాపురం క్రాస్ సమీపంలో ముగ్గురు జూదరులు 10,150 నగదును స్వాధీనం చేసుకుని జూదరులపై కేసు నమోదు చేసినట్లు ఆయా పోలీస్ అధికారులు తెలియజేశారు.


## నూతన జిల్లా కలెక్టర్‌ను కలిసిన డివిఎంసి సభ్యులు

- **ఎస్సీ, ఎస్టీలపై జరిగే దాడులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దృష్టికి**



గోరంట్ల, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 18: శ్రీ సత్య సాయి జిల్లా నూతన కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన శ్యాం ప్రసాద్ కు జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దేవరకొండ ఉమా శంకర్ ఆధ్వర్యంలో గురువారం మర్యాద పూర్వకంగా కలసి మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా సంక్షేమం అభివృద్ధిపై కమిటీ సభ్యులతో చర్చించడం పై హర్ష వ్యక్తం చేశారు అదేవిధంగా జిల్లాలో ఎస్సీ ఎస్టీ లపై జరిగే దాడులు దౌర్జన్యాలపై ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశం నిర్వహించి సమీక్ష నిర్వహించాలని బాధితులకు న్యాయం చేయాలని కమిటీ సభ్యులు కోరారు,ఈ కార్యక్రమంలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు శ్రీనివాస నాయక్, చెరుకూరి గంగులయ్య, రాంప్రసాద్ నాయక్, వీరనారాయణ, రామాంజనేయులు, గంగాధర్, మధు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా విద్యార్థులకు డైరీలు, నోటు పుస్తకాలు పంపిణీ



గోరంట్ల, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 18: గోరంట్ల మండలం లోని మందలపల్లి పంచాయతీ పరిధిలో ఖాజాపురం వద్ద గల కస్తూరిబా గిరిజన గాంధీ బాలికల విద్యాలయంలో ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు రాష్ట్ర బీసీ సంక్షేమ %ఒ% చేనేత జౌళి శాఖ మంత్రి యస్. సవితమ్మ ఆదేశాల మేరకు విద్యార్థులకు స్కూల్ డైరీలు, నోట్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టపడి చదివి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు, ఈ కార్యక్రమంలో ఎస్ ఓ శిరీష, గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, హస్తకళల డైరెక్టర్ సోమశేఖర్, మాజీ ఎంపీపీ నిమ్మల విద్య ధరణి, సహకార చైర్ పర్సన్ చందమూరి గోపాల్ రెడ్డి, ఉత్తమ రెడ్డి, ప్రభాకర్, మామిడి కాయల హరి ప్రసాద్, మరియు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర తైక్వాండో పోటీలకు పేట క్రీడాకారులు ఐదుగురు ఎంపిక



నాయుడుపేట సూర్య వాస్తవం సెప్టెంబర్ 18. తైక్వాండో రాష్ట్ర స్థాయి పోటీలకు నాయుడుపేటకు చెందిన పలువురు క్రీడాకారులు ఎంపికైనట్లు స్థానిక తైక్వాండో మాస్టర్ ఉయ్యాల పవన్ కుమార్ సూర్య వాస్తవం ప్రతినిధితో ఓ ప్రకటనలో తెలిపారు. నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ తైక్వాండో పోటీలను ప్రభుత్వ అధి కారులు నిర్వహించినట్లు తెలిపారు. అండర్-17, 14 విభాగాల్లో నాయుడుపేటకు చెందిన బీ దీపిక, డీ అక్షయాని, ఎస్ బెన్వార్, పి.పూజిత, ఏ చార్లెస్ చంద్రహస్, తనిష్ నాయక్ ప్రతిభ చాటినట్లు మాస్టర్ పవన్ కుమార్ తెలిపారు.

### క్రీడలను ప్రోత్సహించాలి

సైదాపురం: క్రీడలను ప్రోత్సహిస్తేనే క్రీడాకారులు రాణిస్తారని ఎంఈఓ బాల సుబ్రమణ్యం తెలిపా మండల కేంద్రంలోని గోగినేని వెంకటసుబ్బానా యుడు ఉన్నత పాఠశాలలో బుధవారం అట్టహాసం గా స్కూల్ గేమ్స ప్రారంభించారు. ఈ పోటీల్లో వాలీబాల్ విభాగంలో తురిమెర్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయం సాధించారు. బాలికల విభాగంలో సైదాపురం, అండర్-14 విభాగంలో కలిచేడు విద్యార్థులు విజయం సాధించారు. చెస్లో సైదాపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు గెలిచారు. బాలికల విభాగంలో ఊటుకూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయం సాధించారు. యోగాలో తురిమెర్ల, ఊటుకూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఘన విజయం సాధించారు.

### సీఐ కక్ష సాధింపు చర్యలతో

## మా కుటుంబానికి అన్యాయం



గోరంట్ల, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 18: గోరంట్ల సీఐ మా కుటుంబం పై అక్రమ కేసులు పెట్టి,చిత్రహింసలకు గురి చేస్తూ... అమ్మనా బూతులు తిడుతూ మా కుటుంబం ను వేధిస్తున్నారని గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో మహేష్,హంపయ్య,మరియు లోకేష్ లు తెలిపారు, 2014 లో మా పై రౌడీ షీట్ కేసు నమోదు కాగా మళ్లీ అప్పటి నుంచి ఇంత వరకు 10 సంవత్సరాలు ఎలాంటి కేసులు నమోదు కాలేదని మేము కూడా అనంతపురం లో వ్యాపారాలు చేయడానికి వెళ్ళామనీ,ఇంత వరకు మేము రాలేదని ,అయితే ఇటీవల బస్టాండ్ వద్ద గల ఆర్ అండ్ బీ ప్రహరీ గోడ కూల్చి వేశారని,మేము ఆరోజు లేకున్నా, మాపై అనవసరంగా అక్రమ కేసు నమోదు చేసుకుని, విచారణ చేపట్టాలని పోలీస్ స్టేషన్ కు పిలిపించి బట్టలు విప్పి,దారుణంగా కొట్టి, కాళ్ళపై కట్టెలతో కొట్టారని, దుర్భాషలాడారని దీంతో అవమానం భరించలేక నరేష్ అతహత్య యత్నానికి పాల్పడ్డాడని, అయితే మళ్ళీ మరో కేసు నమోదు చేసి, వెళ్లిపోయి విషం తాగడంతో కదిరి ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నాడని,నరేష్ ప్రాణానికి నష్టం జరిగితే సీఐ శేఖర్ పూర్తి బాధ్యత వహించాలని,మానవ హక్కుల కమిషనర్ కు ఫిర్యాదు చేస్తామని , న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తాం అని మీడియాకు తెలిపారు.

### అనంతపురం కలెక్టర్‌ని కలిసిన

## రెవెన్యూ అసోసియేషన్ నేతలు






అనంతపురం కలెక్టరేట్, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 18: అనంతపురం జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఓ.ఆనంద్‌ను ఏపీ జెఏసి అమరావతి, అనంతపురం రెవిన్యూ సర్వీస్ అసోసియేషన్ తరుపన అధ్యక్షులు దివాకర్ బాబు , వారి సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో 14వ బెటాలియన్ స్పెషల్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్దయ్య, అసోసియేట్ చైర్మన్ బి మల్ల రాయుడు,రెవెన్యూ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పి ఎస్ ఖాన్, అమరావతి మహిళా విభాగం చైర్మన్ పర్సన్ బి సురేఖ రావు, జనరల్ సెక్రెటరీ కృష్ణ జ్యోతి, ట్రెజరర్ నీరజా, వైస్ చైర్మన్ నాగవేణి, రెవిన్యూ సర్వీస్ అసోసియేషన్ ట్రెజరర్ పునీత్ బాబు, గుంతకల్ సెక్రటరి అది, ముక్తియర్, వైస్ ప్రెసిడెంట్, అనంతపురము సెక్రెటరీ నారాయణ స్వామి, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షులు హరి ప్రసాద్, ట్రెజరర్ శ్రీలక్ష్మి, గోపి, క్లాస్ ఫోర్త్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ చెన్నప్ప, వైస్ ప్రెసిడెంట్ మురళీధర్, వర్క్ చార్జడ్ అసోసియేషన్ ఖాలందర్, టైపిస్టు, స్టేనోగ్రాఫర్ శివ ప్రసాద్, వీఆర్వోలు అసోసియేషన్ రామకృష్ణ, ఔట్ సోర్సింగ్ సెక్రటరీ అశోక్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కోసం పనిచేసే నాయకులు ఎన్నిక

### జాప్ పత్తికొండ డివిజన్ అధ్యక్షులుగా కురువ పకీరప్ప, తాలూకా అధ్యక్షులుగా కనకదిన్నె మధుసూదన్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నిక







పత్తికొండ టౌన్, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 18: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల కోసం పనిచేసే సంస్థ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పత్తికొండ డివిజన్ అధ్యక్షులుగా కురువ పకీరప్ప, తాలూకా అధ్యక్షులుగా టీవీ9 రిపోర్టర్ మధుసూదన్ గౌడ్ ను ఎన్నుకున్నారు. జాప్ జిల్లా అధ్యక్షుడు సునీల్, రాష్ట్ర నాయకులు నాగేంద్ర, గోవర్ధన నాయుడు ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ....జర్నలిస్టుల హక్కులను పరిరక్షిం చడం కోసం కృషి చేస్తామన్నారు. వృత్తిపరమైన నైతికతను ప్రోత్సహించి జర్నలిస్టులకు శిక్షణ, వృత్తిపరమైన అభివృద్ధి అవకాశాలు కల్పించడం. జర్నలిస్టులకు భద్రతను అందించడం తమ ముఖ్య లక్షమని తెలిపారు. జర్నలిస్టుల మధ్య సమన్వయం పెంపొం దించడం.జర్నలిస్టుల ప్రయోజనాలను పరిరక్షించడానికి, వారి వృత్తిపరమైన అభివృద్ధిని ప్రోత్సహించడానికి మరియు జర్నలిజంలో నైతిక ప్రమాణాలను పెంపొందించడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. పత్తికొండ డివిజన్ తాలూకా పరిధిలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం మరియు వారి సంక్షేమం కోసం పనిచేస్తామని అలాగే జాప్ యూనియన్ డివిజన్ పరిధిలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ డివిజన్ తాలూకా జర్నలిస్టులు పాల్గొన్నారు.

### జిల్లా అభివృద్ధికి అధికారులందరూ

# సమన్వయంతో పనిచేయాలి

**జిల్లా, డివిజన్, మండల స్థాయి పనులు మాత్రమే కాకుండా కొత్త ఆలోచనలతో ముందుకెళ్లాలి : జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**

**పీలేరు అసెంబ్లీ నియోజకవర్గంలోని అన్ని మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం**





అన్నమయ్య బ్యూరో సూర్య వాస్తవం సెప్టెంబర్ 18: జిల్లాలో అభివృద్ధికి అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఉదయం పీలేరు అసెంబ్లీ నియోజకవర్గంలోని అన్ని మండల స్థాయి మరియు నియోజకవర్గ స్థాయి అధి కారులతో సమీక్షా సమావేశంను పీలేరు గ్రామపంచాయతీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆధ్వర్యంలో అగ్రికల్చర్, హార్టికల్చర్, సిరికల్చర్, పశుసంవర్ధక,సివిల్ సప్లై, మైనర్ ఇరిగేషన్, రీ సర్వే, ఎడ్యుకేషన్, శ్రీ శక్తి పథకం, అన్నదాత సుఖీభవ, పి4, హౌసింగ్, పంచాయతీరాజ్, స్వమిత్వ, ఐ విఆర్ఎస్, ఏపీ ఎస్పీడీసీఎల్ తదితర అంశాలపై నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులతో సమీక్షా సమావేశం నిర్వ హించి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో తాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, అధికారులను ఆదేశించారు. ప్రతి పంచా యతీ కార్యదర్శి, 15రోజులకు ఒకసారి తాగునీటి వనరుల తనిఖీచేయాలి.క్లోరినేషన్, శుభ్రపరిచే చర్యలు తప్పనిసరిగా చేయాలి. ప్రతిసారి ఫోటోలు, టైమ్ స్టాంప్‌తో రికార్డులు ఉండాలని ఆదేశించారు.పైప్‌లైన్ ఎక్కడా డ్రైనేజీ లైన్‌తో కలిసిపోకూడదని, అలాంటి చోటు ఎక్కడైనా కనిపిస్తే, సంబంధిత పంచాయతీ కార్యదర్శి, అధికారులు జాయిం ట్‌గా బాధ్యత వహించాలన్నారు. ట్యాంకుల కవరేజ్ తప్పనిసరి. ట్యాంకులపై సరైన కవర్లు ఉండాలని లేకుంటే పక్షులు, ఎలుకలు, చెత్త వంటి పదార్థాలు నీటిలో పడే ప్రమాదం ఉందన్నారు. ట్యాంకుల శుభ్రపరిచే పనులు రెగ్యులర్‌గా చేయాలి.ఈ వారం చివరికల్లా అన్ని గ్రామ పంచాయతీలు, అధికారులు కలసి నివేదిక ఇవ్వాలని, పైప్‌లైన్‌లు ఎక్కడా డ్రైనేజీ పక్కన లేకుండా ట్యాంకులుకు మూత ఉన్నాయని, క్లోరినేషన్ సక్రమంగా జరుగుతోంది అని నిర్ధారించుకొని నివేదికలను అందజేయాలని తెలిపారు. జిల్లాలో తాగునీటి సమస్య పెద్దగా లేదని చెప్పారు. పంపిణీ, నిర్వహణ, పరిశుభ్రత అంశాల్లో కఠిన చర్యలు అవసరమని అన్నారు. అలాగే సింగిల్ విలేజ్ స్కీమ్స్, బోరువెల్స్ వద్ద రీచార్జ్ స్ట్రక్చర్స్‌ను ఈ రోజే తనిఖీ చేసి ఎక్కడైనా లేకుంటే వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి ఆమోదానికి పంపాలని సూచిం చారు. జిల్లాలోని అన్ని మండల అభివృద్ధి అధికారులు, గ్రామ పంచాయతీలు, సంబంధిత ఇంజనీరింగ్ అధికా రులు తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. కలకడ మండలంలోని వాటర్ సప్లై పాయింట్లను పరిశీలించి నీటి కొరత సమస్యలు ఎదుర్కొనే గ్రామాలకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా రైతు బావుల సమీపంలో అదనపు రీచార్జ్ స్ట్రక్చర్స్ ఏర్పాటు చేసి, ఈ ప్రణాళికలపై రైతులతో చర్చించి వారి సూచనల ఆధారంగా ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. జిల్లా అధికారులు , డివిజన్, మండల స్థాయి పనులు మాత్రమే కాకుండా కొత్త ఆలోచనలతో ముందుకెళ్లాలని వచ్చే ఆరు నెలల్లో, వచ్చే ఒక సంవత్సరంలో మీరు చేయాలనుకున్న కొత్త ప్రతిపాదనలు,ప్రణాళికలను పూర్తిగా సిద్ధం చేసుకోవాలని, తదుపరి సమావేశంలో వాటిపై సమీక్ష ఉంటుందన్నారు. అంతేకాక, నేషనల్ హైవే, రైల్వే ప్రాజెక్టులు, వివిధ ప్రాజెక్టులపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని, వాటిపై చర్యల నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొట్టమొదటి సారీ పీలేరు నియోజకవర్గానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ కు ఆర్డిఓ, డి ఆర్ డి ఏ పి డి పుష్పగుచ్చం ఇచ్చి, దుశ్శాలవతో సత్కరించారు. ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాస్, డిఆర్డిఏ పిడి నాగేశ్వరరావు, డిపిఓ రాధమ్మ,జి ఎస్ డబ్ల్యూ ఎస్ లక్ష్మీపతి, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, వాల్మీకిపురం, కలికిరి, కలకడ, గుర్రంకొండ, కె.వి పల్లి తాసిల్దార్లు, ఎంపీడీవోలు, అగ్రికల్చర్, హార్టికల్చర్, పశుసంవర్ధక శాఖ, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ అధికారులు, ఎంఈఓ లు, మండల సర్వేలు, ఇతర మండలస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అరబిందో ఫార్మాలో అగ్నిప్రమాదం

**మేనకూరు సెజ్‌లో మంటలు.. కార్మికుల ప్రాణాలు సేఫ్ కానీ భారీగా ఆస్తి నష్టం**

**భద్రతా లోపాలపై కార్మిక సంఘాల ఆగ్రహం కఠిన చర్యలకు డిమాండ్**

**'కార్మికుల ప్రాణ రక్షణే ప్రధానం'.. అరబిందో పరిశ్రమ వద్ద మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం**







నాయుడుపేట, సెప్టెంబర్ 18 (సూర్య వాస్తవం): ఉమ్మడి నెల్లూరు జిల్లా నాయుడుపేట మండలం మేనకూరు స్పెషల్ ఎకనామిక్ జోన్ (సెజ్)లోని అరబిందో ఫార్మా పరిశ్రమలో గురువారం ఉదయం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. పరిశ్రమలోని ప్రొడక్షన్ విభాగంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో అక్కడ పని చేస్తున్న కార్మికులు భయాందోళనకు గురై ప్రాణ భయంతో బయటకు పరుగులు తీశారు. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎవరికీ ప్రాణాపాయం జరగలేదు. అయితే పరిశ్రమలోని యంత్రాలు, ముడి సరుకులు దగ్ధమవడంతో కోట్ల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనాలు చెబుతున్నాయి.

**?? మంటలతో కలకలం.. కార్మికుల ఆవేదన**

ఘటన జరిగిన సమయంలో పరిశ్రమలో అగ్నిమాపక సదుపాయాలు సరిపడా లేవని కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. భద్రతా చర్యల్లో నిర్లక్ష్యం వహించడం వల్లే మంటలు వేగంగా వ్యాపించాయని, తమ ప్రాణాలు ప్రమాదంలో పడ్డాయని ఆరోపించారు.

**?? అగ్నిమాపక సిబ్బంది పోరాటం.. ఐదు ఫైర్ ఇంజన్లతో మంటల అదుపు**

మంటల తీవ్రత అధికంగా ఉండటంతో అగ్నిమాపక సిబ్బంది ఐదు ఫైర్ ఇంజన్లతో ఘటనా స్థలానికి చేరుకుని గంటల తరబడి శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. సమయానికి స్పందించకపోయుంటే ప్రమాదం మరింత పెరిగేదని అధికారులు తెలిపారు.

**?? మీడియాకు ప్రవేశం నిరాకరణ.. అనుమానాలకు తావు**

అగ్నిప్రమాదంపై స్పష్టత కోసం సంఘటన స్థలానికి వెళ్లిన మీడియా ప్రతినిధులను పరిశ్రమ యాజమాన్యం లోపలికి అనుమతించకపోవడం వివాదాస్పదంగా మారింది. దీంతో ప్రమాదానికి గల నిజమైన కారణాలపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**?? "కార్మికుల ప్రాణ భద్రతే ప్రధానం".. నెలవల సుబ్రహ్మణ్యం**

సమాచారం తెలుసుకున్న మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం ప్లాంట్ హెడ్ సీతారాం, సుదర్శన్ రెడ్డిల నుంచి వివరాలు సేకరించారు. యాజమాన్య ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమై, "ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తప్పనిసరి. కార్మికుల ప్రాణాల విషయంలో నిర్లక్ష్యం అసలు సహించరాదు" అని కఠిన హెచ్చరిక జారీ చేశారు.

**?? టిడిపి నేతల పర్యటన**

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుజ్జులపూడి విజయ్‌కుమార్ నాయుడు, గుడ్లూరు ప్రభాకర్ నాయుడు, పురుషోత్తం రాజు, పేరంశెట్టి శ్రీరాం ప్రసాద్, నాసిన సంపూర్ణమ్మ, గుడ్లూరు సుమంత్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. పరిశ్రమల్లో కార్మికుల భద్రతా ప్రమాణాలను బలోపేతం చేయాలని వారు కూడా డిమాండ్ చేశారు.

**?? దర్యాప్తు కొనసాగుతోంది**

ప్రస్తుతం అగ్నిమాపక శాఖ, పోలీసులు ఘటనపై దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల అసలు కారణాలు, నష్టపు పరిమాణం దర్యాప్తు అనంతరం వెలుగులోకి రానున్నాయి.

?? మొత్తం మీద, అరబిందో ఫార్మా అగ్నిప్రమాదం పరిశ్రమల్లో కార్మికుల భద్రతపై మరోసారి ఆందోళన రేకెత్తిస్తూ, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని తేటతెల్లం చేసింది.


PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )